క్లుప్తంగా

దత్తాత్రేయస్వామికి విశేష పూజలు


దత్తాత్రేయస్వామి

శ్రీశైలంటెంపుల్: లోకకల్యాణం కోసం శ్రీశైల దేవస్థానం గురువారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం కింద వెలసిన శ్రీదత్తాత్రేయస్వామికి విశేష పూజలను దేవస్థానం ఈఓ, అర్చకులు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజ జరిపించారు. అనంతరం దత్తాత్రేయస్వామికి అభిషేకాది, అర్చనలు చేసి ప్రసాద వితరణ గావించారు.

విత్తనశుద్ధితో తెగుళ్ల నివారణ


మల్యాలలో వేరుశనగ పంటను పరిశీలిస్తున్న ఆత్మ బీటీఎం ఉమామహేశ్వరి

నందికొట్కూరు రూరల్ : రబీ సీజన్‌లో పంటలు సాగు చేసే రైతులు విత్తనశుద్ధి చేయడం వల్ల తెగుళ్లను నివారించవచ్చని ఆత్మ బీటీఎం ఉమామహేశ్వరి అన్నారు.గురువారం మండల పరిధిలోని మల్యాల గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మండలంలో వేరుశనగ, కంది, మినుము పంటలను సాగు చేసే రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టడం వల్ల అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. అనంతరం రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో వీఏఏ శాంతిరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా దీవెనకు బ్యాంక్ ఖాతాలు

ఆత్మకూరు: రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల, కళాశాల విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న విద్యా దీవెన, విద్యా వసతి పథకాలకు బ్యాంక్ ఖాతాలు తెరుస్తున్నట్లు కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ రాజు తెలిపారు. పట్టణంలో బ్యాంక్ ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ అర్హులైన విద్యార్థులు ఖాతాలకోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, తల్లితండ్రులతో వచ్చి ప్రత్యేక కౌంటర్‌లో ఖాతా కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. బ్యాంక్ ఖాతా ప్రక్రియ కేవలం గంట లోపే పూర్తి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి ఉపసర్పంచ్‌గా పెరుమాళ్ల యేసురత్నం


ఉపసర్పంచ్‌ను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు

కొత్తపల్లి: కొత్తపల్లి ఉప సర్పంచ్‌గా పెరుమాళ్ల యేసురత్నంఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రంలో ఉప సర్పంచ్ ఎన్నికను ఎన్నికల అధికారి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వార్డు సభ్యులందరూ ఉప సర్పంచ్ పెరుమాళ్ల యేసు రత్నంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇదివరకు ఉప సర్పంచ్ ఎన్నిక రెండుసార్లు వాయిదా పడగా.. మూడవసారి ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికైన ఉప సర్పంచ్‌తో జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ, వార్డు మెంబర్ల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి చిన్నస్వామి ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో సర్పంచు లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగఎల్లయ్య, జగనన్న ఇళ్లస్థలాల మండల కో-ఆర్డినేటర్ పరశురాముడు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

నీటిని సక్రమంగా వాడుకోవాలి


కాల్వ వద్ద పరిశీలిస్తున్న డీఈఈలు, ఏఈఈలు

మహానంది: రైతులు తెలుగుగంగ కాల్వ నుంచి వచ్చే నీటిని వృథా చేయకుండా సక్రమంగా వినియోగించుకోవాలని తెలుగుగంగ ప్రాజెక్ట్ డీఈఈలు బి.నాగమధుసూదన్‌రావు, ఎస్.హరినాధరావు సూచించారు. తెలుగుగంగ సీఈ కబీర్‌బాషా ఆదేశాల మేరకు బుధ, గురువారం రాత్రి బండిఆత్మకూరు, మహానంది మండలాల పరిధిలోని తెలుగుగంగ బ్లాక్‌ల వెంట గస్తీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వలన నీరు తక్కువగా ఉందని, మోటార్ల ద్వారా తరలించకుండా అందరికీ అందేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ ఆదేశాల మేరకు మహానంది తహసీల్దార్ జనార్దన్‌శెట్టి, ఎస్ఐ నాగేంద్రప్రసాద్‌లు గురువారం రాత్రి తెలుగుగంగ, కేసీ కాల్వల వెంట గస్తీ నిర్వహించి రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తెలుగుగంగ ఏఈఈ విశ్వనాథ్, ఏఈ జగదీష్, సిబ్బంది పాల్గొన్నారు.


నందికొట్కూరులో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి


దామగట్లలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న మండలాధ్యక్షుడు రవియాదవ్


మండ్లెంలో జెండావిష్కరణ చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు


కొక్కెరంచలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం


జలకనూరులో మాట్లాడుతున్న జెడ్పీటీసీ పర్వత యుగంధర్‌రెడ్డి

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన

- ఎమ్మెల్యే తొగురు ఆర్థర్
- ఇస్కాలలో 'పల్లెకు పోదాం'

పాములపాడు: ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని మ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారందరికీ తప్పని సరిగా లబ్ధిచేకూరిందన్నారు. గురువారం మండలంలోని ఇస్కాల గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వం గ్రామ ప్రజలకు అందించిన 33 సంక్షేమ పథకాల ద్వారా రూ.20,44,62,305 లబ్ధి చేకూరిందని వివరిస్తూ డ్యాష్ బోర్డును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. ఎంతటి కష్టాలొచ్చినా మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్నారన్నారు. సాయంత్రం వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచు మౌలాలి, ఎంపీడీఓ గోపీకృష్ణ, తహసీల్దార్ రత్నరాధిక, కో ఆప్టెడ్ ముర్తుజావలి, పీఎంసీ చైర్మన్ మాలిక్, వైఎస్సార్‌సీపీ నాయకులు అంబయ్య, ముడియాల రమణారెడ్డి, పాణ్యం నాగిరెడ్డి, చెలిమిల్ల సర్పంచు చంద్రారెడ్డి, మద్దూరు ఎంపీటీసీ బషీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

మంచి జరిగివుంటేనే ఆశీర్వదించండి

నందికొట్కూరు: ప్రతి కుటుంబానికి మేలు జరిగివుంటేనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి కోరారు. గురువారం పట్టణంలోని మారుతీనగర్‌లోని 10వ సచివాలయం పరిధిలో 06, 07, 8, 25, 28వ వార్డుల్లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలో లబ్ధిదారులకు డీబీటీ-నాన్ డీబీటీ కింద రూ.18,51,70,584, అభివృద్ధి పనులకు రూ.10,62,11,394 ప్రభుత్వం ఖర్చు చేసిందని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషోర్, కౌన్సిలర్లు దేశెట్టి సుమలత, షేక్ నాయబ్, కరిష్మా, రాధిక, కృష్ణ, రవూఫ్, హమీద్, కో ఆప్షన్ సభ్యుడు గఫార్, జేసీఎస్ కన్వీనర్ అబుబక్కర్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు మున్నూర్, జిల్లా నాయకులు సులోచనమ్మ, ఉస్మాన్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.


ఇస్కాలలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్

నందికొట్కూరు రూరల్ : మండల పరిధిలోని దామగట్ల గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రవియాదవ్ ఆధ్వర్యంలో ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి మాధవరం సుశీలమ్మ, ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ ఏసురత్నం, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పబ్బతి రవి, జేసీఎస్ కన్వీనర్ ఓంకార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే ప్రజాసంక్షేమం సాధ్యం

జూపాడుబంగ్లా: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అవినీతి, అక్రమాలకు తావులేకుండా ప్రజాసంక్షేమం సాధ్యమవుతుందని జెడ్పీటీసీ పోచా జగదీశ్వరరెడ్డి, ఎంపీపీ సువర్ణమ్మ, జేసీఎస్ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మండ్లెం సచివాలయం-2 పరిధిలో పల్లెకుపోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం-2 పరిధిలో మొత్తంగా రూ.35.19కోట్ల నిధులు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నూర్జహాన్, జిల్లా జాయింట్ సెక్రెటరీ కోసిక తిరుమలేశ్వరరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకటరమణ, నాయకులు దొడ్డాసుధాకర్, తరుణ్ కుమార్‌రెడ్డి, హేమశేఖర్‌రెడ్డి, గోవిందు, గోకారి తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి: మండల పరిధిలోని కొక్కెరంచ గ్రామంలో సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డిల అధ్యక్షతన పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ సోమల సుధకార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సింగారం వెంకటరమణ(రంగ) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, జేసీఎస్ మండల కన్వీనర్ పీ.నాగలక్ష్మీరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగరత్నం, రాజు, జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మిడుతూరు: మండల పరిధిలోని జలకనూరు గ్రామంలో జెడ్పీటీసీ సభ్యుడు పర్వత యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లయ్య, సుంకేసు సర్పంచ ఇందిరమ్మ, ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు తువ్వా లోకేశ్వరరెడ్డి, సహకార సొసైటీ అధ్యక్షుడు నాగతులసిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నబిరసూల్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

మహానంది: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గ సీనియర్ నేత శిల్పా భువనేశ్వరరెడ్డి అన్నారు. గాజులపల్లె-2 సచివాలయంలో గురువారం పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం పరిధిలో నాలుగున్నరేళ్లలో రూ. 29,57,31,198 మేరకు లబ్ధి చేకూరిందని ఎంపీడీఓ శివనాగజ్యోతి వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొమ్మా పాలమహేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ కేవీఆర్ మహేశ్వర రెడ్డి, సర్పంచ్ గద్దం చంటి, వైఎస్సార్‌సీపీ నేతలు కొండా మధుసూదన్‌రెడ్డి, శ్రీశైలం మాజీ ధర్మకర్త కలర్స్ రవినాధరావు, కన్వీనర్ గజ్జి పెద్ద పక్కీరయ్య, ఎంపీటీసీ చౌటుపల్లి నరసింహులు, బొజ్జయ్య, మాజీ ఎంపీటీసీ రమణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి

ఆత్మకూరు: రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు సయ్యద్‌మీర్, కౌన్సిలర్లు విజయచౌదరి , జయకృష్ణ, విజయ్, బోగిరెడ్డి, సుల్తాన్‌లు అన్నారు. పట్టణంలోని కొత్తపేట సచివాలయ పరిధిలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు సీయం కావాలి..? కార్యక్రమాన్ని నిర్వహించారు.


గాజులపల్లెలో వైఎస్సార్ బీమా సొమ్ము అందిస్తున్న శిల్పా భువనేశ్వరరెడ్డి, నాయకులు

వెలుగోడు: మండలంలోని రేగడగూడురు గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ లాలం రమేష్, సర్పంచ్ రజియాబీ, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ దేశం తిరుపంరెడ్డి, నందిరెడ్డిగారి రామిరెడ్డి, కుళాయిస్వామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్, మండల కార్యదర్శి కే.రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పగిడ్యాల: మండలంలోని నెహ్రూనగర్ సచివాలయం-1 పరిధిలో పల్లెకు పోదాం కార్యక్రమం సర్పంచ్ రాజేశ్వరి అధ్యక్షతన జరిగింది. జెడ్పీటీసీ పుల్యాల దివ్య, ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, పార్టీ మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటరమణ, ఈఓఆర్డీ నాగేంద్ర య్య, ఎంపీటీసీ చంద్రమోహన్‌నాయుడు వైఎస్సార్‌సీపీ నాయకులు భూషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహానంది: బండిఆత్మకూరు మండలంలోని పార్నపల్లె గ్రామంలో సర్పంచ్ షేక్ షబ్బీర్ అహ్మద్, ఉప సర్పంచ్ రామలింగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గురువారం సచివాలయం వద్ద పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ఇప్పటి వరకు గ్రామానికి రూ. 39,23,60,874 లబ్ధి చేకూరినట్లు ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బారెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి, ఉప సర్పంచ్ రామలింగేశ్వరరెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, నాయకులు నర్ల వెంకటరామిరెడ్డి, డి.జనార్దన్‌రెడ్డి, ఎం .లక్ష్మీకాంతరెడ్డి, సొసైటీ చైర్మన్ శివలింగం, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విక్రమసింహనాయక్ పాల్గొన్నారు.


ఇస్కాలలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు


నెహ్రూనగర్‌లో మాట్లాడుతున్న పార్టీ మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి


ఆత్మకూరులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


రేగడగూడూరులో బోర్డు ఆవిష్కరిస్తున్న అంబాల ప్రభాకర్‌రెడ్డి, నాయకులు


పార్నపల్లెలో సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

హత్యకేసులో జైలుశిక్ష, జరిమానా

జూపాడుబంగ్లా: తంగడంచ గ్రామానికి చెందిన పెద్దగోకారమయ్య అనే వ్యక్తి మరణానికి అదే గ్రామానికి చెందిన తెలుగు పెద్దరంగస్వామి కారణమైనట్లు నేరం రుజువుకావడంతో నందికొట్కూరు కోర్టు న్యాయమూర్తి ముద్దాయికి ఏడు సంవత్సరాల జైలుశిక్ష, రూ.10వేలు జరిమానా విధించినట్లు ఎస్ఐ మారుతిశంకర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు.. 2021 జూన్ 03న తంగడంచ బస్‌స్టాప్ వద్ద అరుగుపై ముద్దాయి పెద్దరంగస్వామి, మృతుడు పెద్దగోకారమయ్య మరికొంత మంది కూర్చొని పొలాలు, ఎరువుల విషయమై మాట్లాడుకోసాగారు. ఈ నేపథ్యంలో పెద్దగోకారమయ్య, పెద్దరంగస్వామి మధ్య మాటా మాటా పెరిగింది. క్షణికావేశానికి లోనైన పెద్దరంగస్వామి.. పెద్దగోకారమయ్య కణతలపై చెయ్యితో కొట్టి, దొమ్మలపై కాలితో తన్నడంతో స్పృహతప్పి చనిపోయాడని అతని కుటుంబసభ్యులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అప్పటి నందికొట్కూరు రూరల్ సీఐ ప్రసాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి పూర్తి వివరాలను కోర్టుకు సమర్పించారు. వాదోపవాదాల అనంతరం పెద్దగోకారమయ్య మృతికి పెద్దరంగస్వామి కారణమని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి అతనికి ఏడు సంవత్సరాల జైలుశిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు

పాములపాడు: గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమ నాయకులు డాక్టర్ అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం, గాడిచెర్ల హరిసర్వోత్తమ రావు, డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్‌ల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ క్రిష్టారెడ్డి, తుమ్మలూరు సర్పంచు వరప్రసాద్ పాల్గొన్నారు.

వెలుగోడు: స్థానిక గ్రంథాలయంలో లైబ్రేరియన్ సుమలత ఆధ్వర్యంలో డిపాల్ స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ రాయ్ గ్రంథాలయ ఉద్యమ నాయకుల సేవలను వివరించారు.

పగిడ్యాల/జూపాడుబంగ్లా: పగిడ్యాల, జూపాడు బంగ్లా గ్రంథాలయాల్లో లైబ్రేరియన్లు మద్దమ్మ, శ్రవంతి ఆధ్వర్యంలో గ్రంథాలయ ఉద్యమ నేతలకు నివాళులర్పించారు.

నాటుసారా బట్టీ ధ్వంసం

కొత్తపల్లి: నల్లమల అటవీ ప్రాంతంలో సారా బట్టీలపై దాడులు చేసి 6 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని, 150 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్ఐ హుస్సేన్ బాషా గురువారం తెలిపారు. బట్టీ నిర్వాహకుడు ఎర్రమఠం గ్రామానికి చెందిన కట్టుబడి వెంకటస్వామి కోసం గాలిస్తున్నామన్నారు. దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ శేషారామ్‌సింగ్, సిబ్బంది హరినాథ్, శోభన్, మల్లికార్జున తదితరులు ఉన్నారు.

విద్యా, వైద్యానికి ప్రాధాన్యత

- కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు
- ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే తొగురు ఆర్థర్
- బానకచెర్ల పాఠశాలలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం


పాఠశాలలో ఆధునికీకరణ పనులను ప్రారంభిస్తున్న ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే తొగురు ఆర్థర్

పాములపాడు: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చారని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. గురువారం మండలంలోని బానకచెర్ల గ్రామంలో నాడు- నేడు నిధులు రూ.37,52,670, కోరమాండల్ కంపెనీ వారు రూ.11.50లక్షలతో చేపట్టిన పాఠశాల అధునాతన, మౌలిక వసతులు, పార్కింగ్, ఆట వస్తువుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సర్పంచు ఆవుల జయసుధ, పారిశ్రామికవేత్త, వైఎస్సార్‌సీపీ నాయకులు, కోమేసా చైర్మన్ ఆవుల వెంకటనారాయణరెడ్డి దంపతులు పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. కోరమాండల్ కంపెనీ వారి ఆర్థిక సహకారంతో పాఠశాలలో మార్పులు చేయించారన్నారు. సేవా కార్యక్రమాలు చేస్తున్న కోరమాండల్ కంపెనీ వారిని అభినందించారు. అనంతరం దాతలను, అతిథులను ఆవుల దంపతులు దుశ్శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో ఏడీఏ ఆంజనేయ, కోరమాండల్ కంపెనీ వైస్ చైర్మన్ జీవీ. సుబ్బారెడ్డి, సీఎస్ఆర్ హెడ్ జయగోపాల్ చతుర్, ఫైనాన్స్ మేనేజర్ శ్రీధర్, జోనల్ మేనేజర్ గోవిందరాజు, డీలర్ రామస్వామి, తహసీల్దార్ రత్నరాధిక, ఎంపీడీఓ గోపీకృష్ణ, ఎంఈఓ బాలాజీనాయక్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి, ఉప సర్పంచు నరసింహులుగౌడు తదితరులు పాల్గొన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోండి

కోరమాండల్ కంపెనీ వారి సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ వెంకటసుబ్బారెడ్డి కోరారు. గురువారం మండలంలోని జూటూరు గ్రామంలో శ్రీరామ ఆగ్రో ఏజెన్సీస్‌లో గ్రోమోర్ రైతు సంబరాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులు ఎక్కువ గ్రోమోర్ బస్తాలు కొన్నవారికి కూపన్లు ఇస్తున్నామని, గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. అనంతరం రైతులకు కూపన్లు అందజేశారు. కార్యక్రమంలో కోరమాండల్ సీఎస్ఆర్‌హెడ్ జయగోపాల్ చతుర్, డివిజినల్ అగ్రజైనిస్ట్ సుధాకరరెడ్డి, సీనియర్ అగ్రజెనిస్ట్ శ్రీధర్‌రెడిపాల్గొన్నారు.

నీటినీ వృథా చేయకుండా వాడుకోవాలి

కొత్తపల్లి: నీటినీ వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వైస్ ప్రెసిడెండ్ గంటా వెంకటసుబ్బారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటును జెడ్పీటీసీ సోమల సుధాకర్‌రెడ్డి, సర్పంచు చందమాల శోభలత, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుదాకర్ రెడ్డిలతో కలసి ప్రారంభించారు. ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వం కోరమండల్ వారి సౌజన్యంతో జిల్లాలో 20 వాటర్ ప్లాంటులను ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ నాగలక్ష్మీరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ త్రిలింగేశ్వర్‌రెడ్డి, గువ్వలకుంట్ల ఎంపీటీసీ సోమల స్రవంతి, ఎర్రమఠం సర్పంచి బాల ఎల్లయ్య, మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్‌బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

మిడుతూరు:మండల కేంద్రంలో కోరమాండల్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సహకార సొసైటీ అధ్యక్షుడు నాగతులసి రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామకృష్ణా రెడ్డి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తువ్వా లోకేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోలుకోలేక వ్యక్తి మృతి

నందికొట్కూరు: ఇస్త్రీ పెట్టే జారీ పడటంతో నిప్పంటుకొని గాయపడిన స్థానిక చాకలి పేటకు చెందిన మద్దిగట్ల నాగరాజు(50) గురువారం మృతిచెందాడని ఎస్ఐ ఎన్వీ రమణ తెలిపారు. ఈ నెల 7న బట్టలను ఇస్త్రీ చేస్తున్న సమయంలో ఇస్త్రీ పెట్టె జారీ కాళ్లపై, తొడలపై అగ్గి నిప్పులు పడి చర్మం కాలిపోయింది. దీంతో కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఆర్థికసాయం

శ్రీశైలంప్రాజెక్ట్: వైజాగ్ క్యాంప్ ప్రాంతంలో నివసిస్తున్న అమర సత్యమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె కుమారులు అమర కృష్ణ ,సోంతాతలకు ఐఎఫ్‌సీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఇమ్మడిశెట్టి హనుమంతరావు రూ.2 వేలు ఆర్థికసాయం చేశారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

పగిడ్యాల: చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఉమ్మడి కర్నూలు జిల్లా ఖోఖో అసోసియేషన్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్ -17 విభాగం కబడ్డీ శిక్షణా కార్యక్రమాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఈనెల 24 నుంచి 27వ తేదీ వరకు చిత్తూరు జిల్లా చౌడుపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల నిమిత్తం ఎంపికైన క్రీడాకారులు శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంఈఓ సుభాన్, హెచ్ఎం మధుసూదన్‌రావు, క్రీడాశ్రీ పీతాంబరరెడ్డి పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

మహానంది: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డీపీఎంఓ డాక్టర్ ప్రసాద్ తెలిపారు. మహానందిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో గురువారం కుష్టువ్యాధి నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ హుసేన్‌రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ సునీత, ఏఎన్ఎం హేమలత పాల్గొన్నారు.

గిరిజనులకు దుప్పట్ల పంపిణీ


దుప్పట్లు పంపిణీ చేస్తున్న రెడ్ క్రాస్ సభ్యులు

వెలుగోడు: పట్టణంలోని డిగ్రీ కళాశాల వద్ద ఉన్న చెంచు కాలనీలోని చెంచులకు వెలుగోడు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేయూతనిచ్చింది. చలి నుంచి కాపాడేందుకు గురువారం దుప్పట్లను పంపిణీ చేశారు. నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు దస్తగిరి, ఎస్సై వెంకటప్రసాద్, స్టార్ యూత్ అసోసియేషన్ సీఈవో హసన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం జెడ్పీ హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించి, రక్తదానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం సత్యనారాయణ రావు, వెలుగోడు రెడ్ క్రాస్ సొసైటీ నాయకులు మునీరుద్దీన్, చాంద్ బాషా, సలీం , మున్నా తదితరులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ

ఆత్మకూరు: పట్టణంలోని ఆదిత్య ఇంగ్లిష్ మీడియం పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు కిరణ్‌కుమార్ రచించిన స్పోకెన్ ఇంగ్లిష్ పుస్తకాన్ని ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆవిష్కరించారు. అలాగే చౌడేశ్వరి కల్యాణ మండపంలో ఎంఈఓ జానకీరాం కుమారుడి వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

సీవీ రావు సేవలు మరువలేనివి

ఆత్మకూరు: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రాణత్యాగం చేసిన సీవీ రావు సేవలు మరువలేనివని మాలమహానాడు నాయకులు మల్లయ్య, శేషు, శివ, సుధాకర్ అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ స్ఫూర్తి కేంద్రంలో సీవీ రావు వర్ధంతి సభ నిర్వహించారు.

20న కార్తీక వనభోజనం

ఆత్మకూరు: పట్టణంలోని శ్రీశైలం రోడ్డు ఆటోనగర్ సమీపంలోని మామిడితోటలో ఈ నెల 20న కార్తీకవన భోజన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

ఓర్వలేకనే పిచ్చి రాతలు


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి

నందికొట్కూరు: కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక ఎల్లో మీడియా పిచ్చి రాతలు రాయడం సిగ్గు చేటని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1998 టీడీపీ పాలనలో అప్పటి మంత్రి ఫారూక్ షాదీఖానా నిర్మాణం కోసం భూమి పూజ చేసి వదిలేశారని గుర్తు చేశారు. ముస్లింలపై ప్రేమ ఉంటే 1999లో మళ్లీ టీడీపీ అధికారంలోకి వచ్చినా నిర్మాణం ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. 2014లో కూడా టీడీపీ అధికారంలోకి వచ్చాక షాదీఖానా నిర్మాణానికి అప్పటి ఉపముఖ్య మంత్రి కేఈ కృష్ణమూర్తి మళ్లీ భూమి పూజ చేశారని, అయినా నిర్మాణం ఎందుకు జరగలేదో ఆపార్టీ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక శాప్ రాష్ట్ర చైర్మన్, రాష్ట్ర యువజన అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి షాదీఖానా నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంతో కట్టడాలు పిలర్స్, రూఫ్ లెవల్‌కు చేరినా ఎల్లో మీడియా కళ్లలేని కబోదిలా పిచ్చి రాతలు రాయడం దారుణమన్నారు. అభివృద్ధి ఎవరి పాలనలో జరిగిందో పటేల్ సెంటర్‌లో చర్చకు సిద్ధమా అన్ని సవాల్ విసిరారు. సమావేశంలో కౌన్సిలర్లు దేశెట్టి సుమలత, అబ్దుల్ హమీద్, అబ్దుల్ రవూఫ్, చాంద్‌బాషా, కో ఆప్షన్ సభ్యుడు గఫార్, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు ఉస్మాన్ బేగ్, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.